www.sakshieducation.com

Total no. of Printed Pages : 32
ముద్రించిన మొత్తం పేజీలు : 32

**BOOKLET** **C**
బుక్‌లెట్

Hall Ticket No. / హాల్ టికెట్ నెంబరు

Signature of Invigilator / పర్యవేక్షకుని సంతకం

# TET-111-EM/TM

**Time : 2 Hours, 30 Minutes**
సమయం : 2 గం॥ 30 ని॥ లు

**Max. Marks : 150**
గరిష్ఠ మార్కులు : 150

**Instructions to the candidates :**
అభ్యర్థులకు సూచనలు :

1. Write your Hall Ticket number in the box provided at the left side of the booklet immediately after receiving the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌ను తీసుకొన్న వెంటనే బుక్‌లెట్ ఎడమవైపు భాగంలో ఉన్న బాక్సులో మీ హాల్ టికెట్ నెంబరు రాయాలి.
2. Check whether the Test Booklet contains as many pages as are printed on the top of this page.
   ఈ పేజీ పై భాగంలో ముద్రించిన విధంగా పరీక్షా బుక్‌లెట్‌లో అన్ని పేజీలు ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి.
3. Check whether all pages are printed properly. Do not remove any pages from the Test Booklet.
   పరీక్షా బుక్‌లెట్‌లోని అన్ని పేజీల్లో ముద్రణ సరిగా ఉందో లేదో సరిచూసుకోవాలి. పరీక్షా బుక్‌లెట్ లోని ఏ ఒక్క పేజీని తీసివేయకూడదు.
4. Indicate your answers on the given OMR answer sheet only. Read the instructions given on both sides of the OMR answer sheet and follow them accordingly. Do not write the answers in the Test Booklet.
   మీ సమాధానాలు ఇచ్చిన OMR సమాధాన పత్రంలోనే గుర్తించాలి. OMR సమాధాన పత్రానికి ఇరువైపులా ఇచ్చిన సూచనలను చదివి తదనుగుణంగా పాటించాలి. పరీక్షా బుక్‌లెట్‌లో సమాధానాలు రాయకూడదు.
5. This Test Booklet consists of 150 multiple choice questions. Answer all questions. Each question carries one (1) mark only.
   ఈ పరీక్షా బుక్‌లెట్‌లో 150 బహుళైచ్ఛిక ప్రశ్నలున్నాయి. అన్ని ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలి. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు (1) మాత్రమే ఉంటుంది.
6. Do not do any rough work in the Test Booklet. Use only the white paper provided at the end of the question booklet for rough work.
   పరీక్షా బుక్‌లెట్‌లో ఎలాంటి చిత్తు పని చేయకూడదు. పరీక్షా బుక్‌లెట్ చివరలో ఇచ్చిన తెల్ల కాగితాన్ని మాత్రమే చిత్తు పనికై వినియోగించాలి.
7. After completion of the examination, hand over the OMR answer sheet to the Hall Superintendent without fail.
   పరీక్ష పూర్తి అయిన వెంటనే OMR సమాధాన పత్రాన్ని హాలు సూపరింటెండెంట్‌కు తప్పని సరిగా అందజేయాలి.
8. Candidate will not be permitted to leave the examination hall till the completion of the stipulated examination time.
   నిర్దేశించిన పరీక్షా సమయం పూర్తి కాకుండా పరీక్షా గది విడిచి వెళ్ళేందుకు అభ్యర్థిని అనుమతించరు.



www.sakshieducation.com

www.sakshieducation.com

www.sakshieducation.com



## PART-I
## CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. Sumanth is efficient in doing Mathematics. But he is not efficient in playing chess. This is an example of..................

   (1) variable individual differences

   (2) interindividual differences

   (3) intraindividual differences

   (4) constructive individual differences

   సుమంత్ లెక్కలు బాగా చేస్తాడు. కానీ చదరంగం (చెస్) బాగా ఆడలేడు. ఇది దీనికి ఉదాహరణ ......

   (1) చరశీల వైయక్తిక భేదాలు

   (2) అంతరవ్యక్తిగత భేదాలు

   (3) వ్యక్త్యంతర్గత వైయక్తిక భేదాలు

   (4) నిర్మాణాత్మక వైయక్తిక భేదాలు

2. There are ten students in a primary school. As per the RTE Act–2009, the number of teacher/teachers to be appointed is ................

   ఒక ప్రాథమిక పాఠశాలలో 10 మంది విద్యార్థులు కలరు. విద్యాహక్కు చట్టం–2009 ప్రకారం నియమించాల్సిన ఉపాధ్యాయుల సంఖ్య ...........

   (1) 1

   (2) 2

   (3) 4

   (4) 3

3. Secretion of the following gland directly affects our emotions.

   (1) Adrenal gland

   (2) Pituitary gland

   (3) Parathyroid gland

   (4) Thyroid gland

   ఈ గ్రంధి యొక్క స్రావకం వ్యక్తి ఉద్వేగాల పై సూటిగా ప్రభావం చూపుతుంది.

   (1) అధివృక్క గ్రంధి

   (2) పీయూష గ్రంధి

   (3) పార్శ్వ అవటుగ్రంధి

   (4) అవటు గ్రంధి

4. One of the following is not a characteristic of a mentally healthy person.

   (1) Having social maturity

   (2) Having emotional maturity

   (3) Self-discipline

   (4) Lives in his own world of imagination and fantasy

   ఈ క్రింది వాటిలో మానసికంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి లక్షణం కానిది.

   (1) సాంఘిక పరిపక్వత కలిగియుండుట

   (2) ఉద్వేగ పరిపక్వత కలిగియుండుట

   (3) స్వీయ క్రమశిక్షణ

   (4) తన స్వంత ఊహాలోకంలో మరియు కల్పనలో జీవిస్తాడు



www.sakshieducation.com

www.sakshieducation.com



5. Teacher blamed Raju for not completing homework in front of other students. After coming home, Raju shouted at his sister for no reason. This comes under ...............

(1) identification
(2) repression
(3) displacement
(4) regression

రాజు ఇంటిపని పూర్తి చేయనందుకు ఉపాధ్యాయుడు ఇతర విద్యార్థుల ముందు మందలించాడు. ఇంటికి వచ్చిన తరువాత రాజు అకారణంగా తన చెల్లెలుపై అరిచాడు. ఇది

(1) తాదాత్మీకరణము
(2) దమనము
(3) విస్థాపనము
(4) ప్రతిగమనము

6. An experimenter wants to study the impact of computer-aided instruction on the achievement of students. Here the dependent variable is ...............

(1) achievement of students
(2) computer-aided instruction
(3) lab environment
(4) experimenter

ఒక ప్రయోక్త విద్యాసాధన పై కంప్యూటర్ ఆధారిత బోధన యొక్క ప్రభావంను అధ్యయనం చేయాలను కున్నాడు. ఇక్కడ పరతంత్ర చరము ............

(1) విద్యార్థుల సాధన
(2) కంప్యూటర్ ఆధారిత బోధన
(3) ప్రయోగశాల పరిసరాలు
(4) ప్రయోక్త

7. One of the following is not an attribute of the project method .......

(1) Series of activities involved
(2) Learning by doing
(3) Unnatural
(4) Learner centered

ఈ క్రింది వానిలో ప్రాజెక్టు పద్ధతికి సంబంధించనిది.

(1) వరుసగా కృత్యాలు ఇమిడి ఉంటాయి
(2) చేయుటం ద్వారా అధ్యయనము
(3) అసహజము
(4) అభ్యాసకుని కేంద్రీకృతము

8. Nishanth learnt a set of 20 meaningless words in ten attempts. After one week, he was asked to relearn the same set of words. This time, he took only four attempts. His saving score is ...............

నిశాంత్ పది ప్రయత్నాలలో 20 అర్థరహిత పదాలను నేర్చుకొన్నాడు. ఒక వారం తరువాత అవే పదాలను తిరిగి నేర్చు కోమన్నప్పుడు, అతను కేవలం నాలుగు ప్రయత్నాలలో నేర్చుకొన్నాడు. అతని పొదుపు గణన (సేవింగ్ స్కోరు) ............

(1) 50%
(2) 40%
(3) 14%
(4) 60%

www.sakshieducation.com



www.sakshieducation.com

www.sakshieducation.com



9. In Pavlov's experiment, the extinction of conditioned response is due to an/the ..................

(1) absence of unconditioned stimulus

(2) absence of higher order conditioned stimulus

(3) presence of higher order conditioned stimulus

(4) presence of unconditioned stimulus

పావ్‌లోవ్ ప్రయోగంలో నిబంధిత ప్రతిస్పందన 'విరమణ' (extinction) చెందుటకు కారణం .....

(1) నిర్నిబంధిత ఉద్దీపన లేకపోవడం

(2) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన లేకపోవడం

(3) ఉన్నత క్రమ నిబంధిత ఉద్దీపన ఉండడం

(4) నిర్నిబంధిత ఉద్దీపన ఉండడం

10. Author of the book, "Mentality of Apes" is ....................

(1) Lewin

(2) Kohler

(3) Thorndike

(4) Pavlov

'మెంటాలిటీ ఆఫ్ ఏప్స్' గ్రంథ రచయిత ...........

(1) లెవిన్

(2) కోహ్లర్

(3) థార్న్‌డైక్

(4) పావ్‌లోవ్

11. "Déjà vu" is a/an ..................

(1) Greek word

(2) English word

(3) French word

(4) Latin word

డెజావు అనేది ...........

(1) గ్రీకు పదం

(2) ఆంగ్ల పదం

(3) ఫ్రెంచి పదం

(4) లాటిన్ పదం

12. Food and sleep come under .............

(1) safety needs

(2) physiological needs

(3) self-actualization needs

(4) love and belonging needs

ఆహారం మరియు నిద్ర దీని క్రింద వస్తాయి ........

(1) రక్షణ అవసరాలు

(2) శారీరక అవసరాలు

(3) ఆత్మ ప్రస్తావన అవసరాలు

(4) ప్రేమ మరియు తత్సంబంధిత అవసరాలు



www.sakshieducation.com

www.sakshieducation.com



**13.** Savithri doesn't understand Sanskrit, but she can tell the 'Slokas' in 'Bhagavadgita' effectively. The memory of Savithri in learning Slokas is ......................

(1) rote memory
(2) logical memory
(3) sensory memory
(4) passive memory

సావిత్రి సంస్కృతాన్ని అర్థం చేసుకో లేదు కాని భగవద్గీతలోని శ్లోకములను బాగా చెప్పగలదు. శ్లోకములను అభ్యసించుటలో సావిత్రియొక్క స్మృతి

(1) బట్టీస్మృతి
(2) తార్కికస్మృతి
(3) సంవేదనస్మృతి
(4) నిష్క్రియాత్మకస్మృతి

**14.** One of the following is not correct.

(1) Raven's Progressive Matrices – Nonverbal test of intelligence
(2) Army Alpha Test – Group test of intelligence
(3) Bhatia Test Battery – Individual test of intelligence
(4) Weschler intelligence scale for children – Group test of intelligence

ఈ కింది వాటిల్లో సరియైనది కానిది.

(1) రేవన్స్ ప్రోగ్రెసివ్ మాట్రిస్ – అశాబ్దిక ప్రజ్ఞా పరీక్ష
(2) ఆర్మీ ఆల్ఫా టెస్ట్ – సామూహిక ప్రజ్ఞా పరీక్ష
(3) భాటియా టెస్ట్ బ్యాటరీ – వయక్తిక ప్రజ్ఞా పరీక్ష
(4) వెష్లర్స్ ఇంటలిజెన్స్ స్కేల్ ఫర్ చిల్డ్రన్ – సామూహిక ప్రజ్ఞా పరీక్ష

**15.** Earlier learning interferes with present learning. It is a ....................

(1) regression
(2) repression
(3) proactive inhibition
(4) retroactive inhibition

గత అభ్యసన ప్రస్తుత అభ్యసనను ఆటంకపరుస్తుంది. ఇది ...........

(1) ప్రతిగమనం
(2) దమనం
(3) పురోగమన అవరోధం
(4) తిరోగమన అవరోధం

**16.** Thorndike's theory of trial and error learning is also known as ................

(1) R–type learning
(2) Instrumentalism
(3) Cat's theory
(4) Connectionism

థార్న్‌డైక్ యొక్క యత్న–దోష సిద్ధాంతమును ఇలా కూడా అంటారు ...........

(1) R–రకం అభ్యసన
(2) పరికరాత్మక వాదం
(3) పిల్లి సిద్ధాంతం
(4) సంధానవాదం

**17.** The Intelligence Quotient of a boy is 45. He may be classified as .........

(1) an imbecile
(2) an idiot
(3) gifted
(4) a moron

ఒక బాలుని ప్రజ్ఞాలబ్ధి 45. అతనిని ఈ విధంగా వర్గీకరించవచ్చు ...........

(1) బుద్ధి హీనుడు
(2) మూఢుడు
(3) ప్రతిభావంతుడు
(4) అల్పబుద్ధి కలవాడు



www.sakshieducation.com

www.sakshieducation.com



18. Generally, VAKT method is used for children with learning disabilities. Here, V means ...........
(1) Vocational
(2) Verbal
(3) Valuable
(4) Visual

అభ్యసన వైకల్యం గల వారికి సాధారణంగా VAKT పద్ధతి ఉపయోగిస్తారు. దీనిలో V అనగా ...........
(1) వృత్తిసంబంధమైన
(2) భాషాసంబంధమైన
(3) విలువైన
(4) దృష్టిసంబంధమైన

19. The main purpose of assessment for learning is ..................
(1) how to teach
(2) what to teach
(3) when to teach
(4) why to teach

అభ్యసనం కొరకు చేసే మదింపు యొక్క ప్రధాన ఉద్దేశ్యము ...........
(1) ఎలా బోధించాలి
(2) ఏమి బోధించాలి
(3) ఎప్పుడు బోధించాలి
(4) ఎందుకు బోధించాలి

20. The type of leadership in which the decisions are taken by a leader alone is ...................
(1) autocratic
(2) democratic
(3) laissez faire
(4) permissive

ఈ విధమైన నాయకత్వంలో నాయకుడు ఒక్కడే నిర్ణయాలు తీసుకుంటాడు ...........
(1) నిరంకుశ నాయకత్వం
(2) ప్రజాస్వామ్య నాయకత్వం
(3) లైసెజ్ ఫేర్ నాయకత్వం
(4) అనుమతించే నాయకత్వం

21. One of the following is not a behavior problem.
(1) antisocial behavior
(2) violent and destructive behavior
(3) self injured behavior
(4) getting less marks in examinations

ఈ క్రింది వానిలో ఒకటి ప్రవర్తనా సమస్య కాదు
(1) సంఘ వ్యతిరేక ప్రవర్తన
(2) కఠినమైన, ధ్వంసం చేసే ప్రవర్తన
(3) తనకే దెబ్బలు తగిలించుకునే ప్రవర్తన
(4) పరీక్షలలో తక్కువ మార్కులు తెచ్చుకోవటం

22. Education, social security comes under this category of child rights.
(1) Right to live
(2) Right to develop
(3) Right to freedom
(4) Right to safety

విద్య, సామాజిక భద్రత అనేవి బాలల హక్కులలో క్రింది వర్గీకరణలో ఉంటాయి.
(1) జీవించే హక్కు
(2) అభివృద్ధి చెందే హక్కు
(3) స్వేచ్ఛ హక్కు
(4) రక్షణ హక్కు



www.sakshieducation.com

www.sakshieducation.com



23. One of the following is not the guiding principle for curriculum development as proposed by NCF–2005.

(1) Ensuring that learning shifts away from rote methods
(2) Connecting the knowledge to life outside the school
(3) Making examinations more flexible and integrating them with classroom life
(4) Learning centers around the textbook

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం-2005 ప్రకారం పాఠ్య ప్రణాళికాభివృద్ధికై నిర్దేశించిన సూత్రాలలో లేనిది.

(1) అభ్యసనంలో బట్టీ పద్ధతి లేకుండా నిర్ధారించడం
(2) జ్ఞానాన్ని పాఠశాల బయట, జీవితానికి అనుసంధానం చేయుట
(3) పరీక్షలు నమ్యత కలిగి ఉండి వాటిని తరగతి గదితో సమైక్య పర్చబడడం
(4) అభ్యసనం పాఠ్య పుస్తకాల చుట్టూ ఉండడం

24. One of the following is not the characteristic of learning.

(1) Learning is universal
(2) Learning involves cumulative improvement
(3) Like growth, learning also stops after a developmental stage
(4) Learning depends on physical growth and mental maturity

ఈ క్రింది వానిలో అభ్యసన లక్షణం కానిది ..........

(1) అభ్యసనం సార్వత్రికమైనది
(2) అభ్యసనానికి సంచిత స్వభావం ఉంటుంది
(3) పెరుగుదల లాగ అభ్యసన కూడా ఒక దశ తరువాత ఆగిపోతుంది
(4) అభ్యసన శారీరక పెరుగుదల, మానసిక పరిణతి పై ఆధారపడి ఉంటుంది

25. Nondirective counseling is also known as ..........................

(1) client centered counseling
(2) problem centered counseling
(3) counselor centered counseling
(4) eclectic (mixed) counseling

అనిర్దేశిత మంత్రణమును ఇలా గూడా అంటారు.

(1) సహాయార్థి కేంద్రిత మంత్రణము
(2) సమస్యా కేంద్రిత మంత్రణము
(3) కౌన్సెలర్ కేంద్రిత మంత్రణము
(4) శ్రేష్ఠగ్రాహ (మిశ్రమ) మంత్రణము

26. One of the following is a teacher centered method.

(1) Problem solving method
(2) Heuristic method
(3) Lecture-demonstration method
(4) Project method

ఈ క్రింది వానిలో ఒకటి ఉపాధ్యాయ కేంద్రిత పద్ధతి.

(1) సమస్యా పరిష్కార పద్ధతి
(2) అన్వేషణా పద్ధతి
(3) ఉపన్యాస ప్రదర్శనా పద్ధతి
(4) ప్రాజెక్టు పద్ధతి



www.sakshieducation.com

www.sakshieducation.com



27. One of the following is not a principle of development.

(1) Rate of development is uniform in all stages
(2) Development is a continuous process
(3) Development can be predicted
(4) Development is cumulative

క్రింది వాటిలో వికాస సూత్రం కానిది.

(1) వికాసం అన్ని దశలలో ఒకే విధంగా ఉంటుంది
(2) వికాసం నిరంతర ప్రక్రియ
(3) వికాసాన్ని ప్రాగుక్తీకరించ వచ్చు
(4) వికాసం సంచిత మైనది

28. A child is playing, dressing and talking with the doll, thinking that it has life. The child is in this stage of cognitive development.

(1) Pre-operational stage
(2) Sensorimotor stage
(3) Formal operational stage
(4) Concrete operational stage

ఒక శిశువు ఆట బొమ్మకు జీవమున్నట్లు తలచి, దానితో ఆడు కొంటున్నది, అలంకరిస్తున్నది మరియు మాట్లాడుతున్నది. ఆ శిశువు ఉన్న సంజ్ఞానాత్మక వికాస దశ.

(1) పూర్వ ప్రచాలక దశ
(2) ఇంద్రియ చాలక దశ
(3) అమూర్త ప్రచాలక దశ
(4) మూర్త ప్రచాలక దశ

29. According to Kohlberg, the moral development in most percentages of individuals does not develop above this level.

(1) Pre-conventional level
(2) Pre-moral level
(3) Post-conventional level
(4) Conventional level

కోల్‌బర్గ్ ప్రకారం ఎక్కువ శాతం వ్యక్తులు నైతికంగా ఈ స్థాయికి మించి పెరగరు.

(1) పూర్వ సంప్రదాయ స్థాయి
(2) పూర్వ నైతిక స్థాయి
(3) ఉత్తర సాంప్రదాయక స్థాయి
(4) సాంప్రదాయక స్థాయి

30. Chomsky proposed a theory for .......

(1) moral development
(2) language development
(3) mental illness
(4) social development

చోమ్‌స్కీ ప్రతిపాదించిన సిద్ధాంతము ............

(1) నైతిక అభివృద్ధి
(2) భాషాభివృద్ధి
(3) మానసిక రుగ్మత
(4) సాంఘిక అభివృద్ధి



www.sakshieducation.com

www.sakshieducation.com


31. 'మంచి పుస్తకాలు కొనే అలవాటు చేసుకోండి' – ఈ వాక్యం.

(1) ప్రేరణార్థక వాక్యం

(2) సామర్థ్యార్థక వాక్యం

(3) ఆత్మార్థక వాక్యం

(4) విధ్యర్థక వాక్యం

32. నిత్య బహువచనానికి ఉదాహరణ.

(1) వేర్లు

(2) నీర్లు

(3) వడ్లు

(4) గోర్లు

33. 'కైదండలు' అను పదానికి అర్థం.

(1) నమస్కారాలు

(2) భుజాలు

(3) దండనలు

(4) పూలదండలు

34. 'ఆచార్య నాయని కృష్ణకుమారి' గారి పరిశోధనా వ్యాసం.

(1) అగ్నిపుత్రి

(2) తెలుగు జానపద గేయ గాథలు

(3) కాశ్మీర దీప కళిక

(4) స్త్రీల పాటలు

35. 'వీర, అగ్రేసరుడు' – అను పదాలను కలిపి రాసిన రూపం.

(1) వీర అగ్రేసరుడు

(2) వీరే గ్రేసరుడు

(3) వీర యగ్రేసరుడు

(4) వీరా గ్రేసరుడు

36. 'పద కవితా పితామహుడు' – గా ప్రసిద్ధి చెందిన వాడు.

(1) రామదాసు

(2) నారాయణాచార్యులు

(3) అన్నమయ్య

(4) త్యాగరాజు


www.sakshieducation.com

www.sakshieducation.com



**37-42** ఈ క్రింది గద్యాన్ని చదవండి. **37** నుండి **42** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

ఆంధ్ర కవితా పితామహుడైన అల్లసాని పెద్దన 16 వ శతాబ్దంలో మనుచరిత్ర కావ్యాన్ని వెలువరించాడు. దానికి ఆయన పెట్టినపేరు స్వారోచిష మనుసంభవం. కాని ఆ స్వారోచిషుని గురించి ఆయన చిట్టచివరి పద్యంలో మాత్రమే చెప్పి కావ్యమంతా అతని తండ్రి తాతల చరిత్రను వివరించాడు. ఇంతకూ స్వారోచిషుడు మనువు. మనువు అంటే మానవుల ప్రవర్తనను తీర్చి దిద్దేవాడు. మానవ లోకానికి ఉత్తమ ధర్మాలను నియమించేవాడు. అటువంటి శక్తి స్వారోచిషునికి కలగటానికి కారణం అతని పూర్వీకుల సంస్కారం, ప్రవర, గంధర్వ, స్వరోచిల లక్షణాలు స్వారోచిషుని జీవనంపుటిలో పరిణితమై వికసించటం వల్లనే అతడు మనువు కాగలిగాడని పెద్దన తాత్పర్యం. అందుకే ఆయన స్వారోచిషుని కథ చెప్పకుండా ఆయన పూర్వీకుల కథనే చెప్పాడు. ఒక మనిషి గొప్పవాడు కావటానికి అతని పూర్వీకులే అన్న పరమ సత్యాన్ని చాటటమే మను చరిత్ర కావ్యం లోని ధ్వని, కాబట్టి మన పూర్వుల పట్ల, తల్లిదండ్రుల పట్ల, పెద్దల పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండటం మన మంచికే అన్న విషయం మనమంతా గుర్తించాలి.

**37.** 'మనుసంభవం' లోని మనువు
(1) ప్రవరుడు
(2) స్వారోచిషుడు
(3) గంధర్వుడు
(4) స్వరోచి

**38.** 'మనువు' – అంటే
(1) మానవులను సృష్టించే వాడు
(2) మానవులను దండించే వాడు
(3) మానవుల ప్రవర్తనను తీర్చిదిద్దే వాడు
(4) మానవులను ప్రేమించే వాడు

**39.** 'మను చరిత్ర' కావ్య కర్త
(1) మనువు
(2) స్వరోచి
(3) స్వారోచిషుడు
(4) అల్లసాని పెద్దన

**40.** స్వారోచిషునికి శక్తి సామర్థ్యాలు కలగటానికి కారణం
(1) పూర్వీకుల సంస్కారం
(2) దైవకృప
(3) స్వీయ పరిశ్రమ
(4) అధికారం

**41.** మానవులకు ఉత్తమ ధర్మాలను నియమించేవాడు.
(1) దైవం
(2) మానవుడు
(3) మనువు
(4) రాజు

**42.** 'స్వారోచిషుడు' – అను పదానికి మూలపదం
(1) స్వరూపుడు
(2) రోచిషుడు
(3) స్వారోచి
(4) స్వరోచి



www.sakshieducation.com

www.sakshieducation.com



**43-48.** కింది పద్యాన్ని చదవండి. **43** నుండి **48** వరకు గల ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

హరి యప్పుడు పారిజాతా
హరణోద్యోగమున నందనారామము ని
ర్భరగతిఁ జొచ్చె విహగవర
పరివృఢువయి నెక్కి సత్యభామయుఁ దానున్

**43.** ఈ పద్యంలో 'హరి' – అను పదానికి పర్యాయపదం

(1) కోతి
(2) విష్ణువు
(3) శివుడు
(4) సింహం

**44.** 'విహగవర' – అను పదానికి అర్థం

(1) పక్షులలో శ్రేష్ఠుడు
(2) పెళ్ళి కొడుకుడు
(3) ఆవరణం
(4) ఆకాశం

**45.** 'హరణోద్యోగము' – అను పదమును విడదీయగా

(1) హరణోద + యోగము
(2) హరణ + ఓద్యోగము
(3) హరణ + ఉద్యోగము
(4) హరణోద్య + యోగము

**46.** 'సత్యభామయుఁ దానున్' అను పదంలో 'తానున్' అన్న పదం సూచించేది

(1) రుక్మిణిని
(2) కృష్ణుడిని
(3) విష్ణువును
(4) ఇంద్రుడిని

**47.** 'పారిజాతాపహరణము' – అను ప్రబంధాన్ని రచించిన కవి.

(1) తిక్కన సోమయాజి
(2) నంది ఎల్లయ్య
(3) పోతన
(4) నంది తిమ్మన

**48.** 'హరణము' – అను పదానికి పర్యాయ పదం

(1) దొంగిలించుట
(2) యుద్ధము
(3) వేడి
(4) దాచుకొనుట



www.sakshieducation.com

www.sakshieducation.com



49. 'రోజూ సూర్యుడు ఉదయిస్తాడు' - ఈ వాక్యం

(1) వర్తమాన కాలం లో ఉంది

(2) భూత కాలం లో ఉంది

(3) భవిష్యత్ కాలం లో ఉంది

(4) తద్ధర్మ కాలం లో ఉంది

50. 'చెవులు కొరుక్కోవడం' - అంటే

(1) గుసగుస లాడటం

(2) ఎగతాళి చేయడం

(3) చెవులు కోరు కోయటం

(4) చెవులు నులమడం

51. 'గౌతమీ కోకిల' - అను బిరుదు గల కవి

(1) విశ్వనాథ సత్యనారాయణ

(2) నన్నయ

(3) పోతన

(4) వేదుల సత్యనారాయణ

52. 'ఆయన సరిగ్గా <u>తినక</u> చిక్కి పోయాడు' - ఈ వాక్యంలో కింద గీత ఉంచిన పదం

(1) భూతకాల సమాపక క్రియ

(2) భూతకాల అసమాపక క్రియ

(3) వ్యతిరేక భూతకాల అసమాపక క్రియ

(4) వ్యతిరేక భూతకాల సమాపక క్రియ

53. 'బాస' - అను పదానికి గల రెండు అర్థాలు.

(1) భాష, ఒట్టు

(2) భాష, బానిస

(3) బాట, బానిస

(4) బాట, ఒట్టు

54. మేఘం, నీరు, ఆవిరి, వర్షం - పదాల వరుస క్రమం

(1) మేఘం, ఆవిరి, వర్షం, నీరు

(2) నీరు, ఆవిరి, మేఘం, వర్షం

(3) ఆవిరి, మేఘం, వర్షం, నీరు

(4) వర్షం, నీరు, మేఘం, ఆవిరి



www.sakshieducation.com

www.sakshieducation.com

55. ద్విపార్శ్వ ఉపకరణానికి ఉదాహరణ

(1) మాతృకలు

(2) వ్యంగ్య చిత్రాలు

(3) తోలుబొమ్మలు

(4) నమూనాలు

56. 'పరభాష ద్వారా నేర్చే విద్య సోపానాలు లేని సౌధం వంటిది' - అన్న వారు

(1) విశ్వకవి రవీంద్రుడు

(2) సి. వి. రామన్

(3) డా. యస్. రాధాకృష్ణన్

(4) మహాత్మా గాంధీ

57. లిపి రూపంలోని భావాలను నమిలి జీర్ణం చేసుకో గలిగిన పఠనం

(1) మౌన పఠనం

(2) క్షుణ్ణ పఠనం

(3) విస్తార పఠనం

(4) ప్రకాశ పఠనం

58. విషయ ప్రణాళిక తయారీలో దృష్టిలో ఉంచు కొన వలసిన అంశాలు

(1) సామాజిక అవసరాలు, దృక్పథాలు

(2) సాంఘిక పద్ధతులు, దృక్పథాలు

(3) రాజకీయ అవసరాలు, దృక్పథాలు

(4) వ్యక్తిగత అవసరాలు, దృక్పథాలు

59. విద్యార్థుల్లో భాషా జ్ఞానాన్ని పెంపొందించుటానికి దోహదపడేది

(1) వ్యాకరణ బోధన

(2) పద్య బోధన

(3) నాటక బోధన

(4) గద్య బోధన

60. బోధనా లక్ష్యాలు సాధించినది లేనిదీ తెలిపేది

(1) అభ్యసనం

(2) విద్యా ప్రణాళిక

(3) మూల్యాంకనం

(4) బోధన



www.sakshieducation.com

www.sakshieducation.com



61. Identify the second person's response.

Person I : Didn't you go shopping yesterday?

Person II : ..............................

(1) No, I did.
(2) Yes, I did.
(3) No, I had done.
(4) Yes, I didn't.

62. Choose the correct pair of words to fill in the blanks.

...................... the weather good when you ............... on holiday?

(1) Was .............. was
(2) Were .............. were
(3) Were ........... was
(4) Was ............. were

63. Identify the correct question to get the answer given.

Question : ..........................

Answer : She has been here for two years.

(1) How long did she live here?
(2) How long she has been here?
(3) How long has she been here?
(4) How long will she be here?

64. Identify the correct pair of words to fill in the blanks.

Don't buy .................... rice. Buy ................ wheat.

(1) any .......... some
(2) any .......... any
(3) some .......... some
(4) some ......... any

65. Jack's mother is 54. His father is 69. So we can compare their ages as .....

(1) Jack's father is much older.
(2) Jack's mother is much younger.
(3) Jack's parents are older than each other.
(4) Jack's mother is much younger than his father.

66. Leela to Rita, "Please help me with my homework".

If you report the sentence correctly, you will get :

(1) Leela told Rita to help with the homework.
(2) Leela ordered Rita to help her with the homework.
(3) Leela requested Rita to help her with her homework.
(4) Leela asked Rita to help her with homework.



www.sakshieducation.com

www.sakshieducation.com

www.sakshieducation.com

67. Identify the correct word to fill in the blank.

He eats .............. banana every morning.

(1) a

(2) the

(3) any

(4) an

68. Identify the correct word to fill in the blank.

You're wasting a lot of time watching TV. You ................concentrate on your studies.

(1) will

(2) may

(3) ought

(4) must

69. 'She likes mangoes.'

If you change the sentence, into the negative correctly, you will get :

(1) She does not like mangoes.

(2) She will not like mangoes.

(3) She don't like mangoes.

(4) She does not likes mangoes.

70. 'Ali is taller than Rahim.'

If you change the above sentence into the positive form correctly, you will get :

(1) Rahim is less tall than Ali.

(2) Rahim can be as tall as Ali.

(3) Rahim is not so tall as Ali.

(4) Rahim is as tall as Ali.

71. Identify the meaning of the phrase underlined in the sentence.

The teacher <u>gave out</u> the books.

(1) sold

(2) purchased

(3) counted

(4) distributed

72. Identify the meaning of the phrase underlined in the sentence.

Mohan <u>takes after</u> his mother.

(1) resembles

(2) likes

(3) admires

(4) dislikes

73. Identify the correctly-spelt word.

(1) acommodation

(2) accommodation

(3) acomodation

(4) accomodation



www.sakshieducation.com

www.sakshieducation.com



4. Choose the correct word to fill in the blank.

John is afraid ................ dogs.

(1) of

(2) about

(3) to

(4) towards

75. Choose the correct form of the verb to fill in the blank.

Small boys .................. ice cream.

(1) will liked

(2) likes

(3) are liking

(4) like

76. Choose the correct form of the verb to fill in the blank.

Sarah goes everywhere by bicycle.

She ..................... a scooter.

(1) has no

(2) haven't got

(3) hasn't got

(4) is not having

77. Identify the passive form of the sentence :

Somebody has stolen my purse.

(1) My purse is stolen by somebody.

(2) My purse has been stolen by somebody.

(3) My purse had been stolen.

(4) My purse have been stolen.

78. Identify the word(s) to fill in the blank.

I'm very tired. I ................ lie down for an hour.

(1) am going to

(2) need

(3) am willing to

(4) can

79. Choose the correct word to fill in the blank.

XYZ isn't an old town. ................ any old buildings.

(1) There is no

(2) There isn't

(3) There aren't

(4) Are there

80. What prefix should you use to make 'honest' its opposite?

(1) Un-

(2) Dis-

(3) Anti-

(4) Non-



www.sakshieducation.com

www.sakshieducation.com


**81 to 84 : Read the following passage carefully and answer the questions given below it.**

Long ago, a king named Manunidhi Cholan had a bell installed outside his palace gates, to dispense justice.

How astonished he was, when one day, a cow pulled the cord of the bell ! He learnt the truth through the eyewitnesses. His son rode a chariot over her calf killing it instantly. Manunidhi did not bat an eyelid.

The king ordered the chariot to be driven over his son !

As the entire kingdom bore witness to the sight of the young prince, who was about to be crushed by the chariot, the gods themselves descended to earth, stopped Manunidhi and saved his son. The king was happy, but he was distraught at the cow's loss. Legend goes that the cow, moved by the king's righteousness, licked her dead calf back to life.

81. Choose the most appropriate title for this passage.
(1) The Kind King
(2) Manunidhi Cholan the Great
(3) A Cow seeks Revenge
(4) The Righteous King

82. What did the king do to dispense justice?
(1) He started courts of law.
(2) He installed a bell at his palace gates.
(3) He saw that his subjects did not have any disputes.
(4) He was a very just king.

83. Who was the culprit in this passage?
(1) one of the courtiers
(2) the cow's master
(3) the king's son
(4) one of the soldiers

84. How did the king knew about the crime?
(1) Through the secret service staff
(2) Through the people who saw the criminal act
(3) Through his ministers
(4) Through the cow



www.sakshieducation.com

www.sakshieducation.com



85. An approach has a ...............

(1) a method behind it

(2) learning principle behind it

(3) some language patterns behind it

(4) a technique behind it

86. How many syllables are there in the word, 'examination'?

(1) Three

(2) Four

(3) Six

(4) Five

87. One of the problems of teaching–learning English is ..................

(1) the supplementary reader prescribed

(2) the English reader prescribed

(3) the lack of a conscious effort on the part of the learner

(4) the workbook prescribed

88. What kind of situation can you use to teach sentences in the present continuous tense?

(1) Situations describing events at home

(2) Classroom situations

(3) Situations covering events in the village / town.

(4) Situations covering events in the society

89. We teach English as .....................

(1) a skill subject.

(2) an information subject

(3) a bilingual subject

(4) a knowledge subject

90. A radio lesson helps pupils to learn things as .....................

(1) an audio aid

(2) a video aid

(3) a multimedia aid

(4) an audio-video aid



www.sakshieducation.com

www.sakshieducation.com



91. Out of 500 pages of a book, $\frac{4}{5}$ th is read. The number of pages still to be read is ...............

500 పుటలు గల ఒక పుస్తకములో $\frac{4}{5}$ వంతు చదువబడినది అయిన ఇంకనూ చదువవలసిన పుటల సంఖ్య .............

(1) 400 (2) 300

(3) 200 (4) 100

92. The angle formed between the hands of a clock, when it shows the time 4 o'clock is a/an ..............

(1) reflex angle

(2) acute angle

(3) obtuse angle

(4) right angle

ఒక గడియారము లో సమయము 4 గంటలు చూపినపుడు, దానిలోని ముల్లుల మధ్య ఏర్పడు కోణము .............

(1) పరావర్తన కోణము

(2) అల్ప కోణము

(3) అధిక కోణము

(4) లంబ కోణము

93. Raju is older than Ravi by one year minus one day. If Raju was born on 1st January, 2012, then the date of birth of Ravi is .........

(1) 2nd January, 2013

(2) 31st December, 2012

(3) 2nd January, 2011

(4) 31st December, 2011

రాజు, రవి కన్నా ఒక రోజు తక్కువ ఒక సంవత్సరము పెద్ద వాడు. రాజు జనవరి 1, 2012 న జన్మించిన రవి పుట్టిన తేది .............

(1) జనవరి 2, 2013

(2) డిసెంబరు 31, 2012

(3) జనవరి 2, 2011

(4) డిసెంబరు 31, 2011

94. A bar graph is drawn to the scale 1 cm = 10 units. The length of the bar representing a quantity of 52 units (in cms) is ...............

ఒక కమ్మీరేఖా చిత్రము 1 సెం.మీ. = 10 యూనిట్లు స్కేలుకు గీయబడినది. ఒక కమ్మీ 52 యూనిట్లు రాశిని సూచించవలెనన్న ఆ కమ్మీని గీయవలసిన పొడవు సెంటీమీటర్లలో .............

(1) 10.4 (2) 3.2

(3) 6.2 (4) 5.2

95. Of the following numbers, the number containing factors only 1, and itself is ...................

ఈ క్రింది సంఖ్యలలో, 1 మరియు అదే సంఖ్యను కారణాంకాలుగా కలిగిన సంఖ్య .............

(1) 59 (2) 69

(3) 39 (4) 49



www.sakshieducation.com

www.sakshieducation.com



**96.** If Raheem purchased 5 kg 250 g of potatoes, 2 kg 500 g of brinjal and 250 g of chillis, then the total weight of all the vegetables in kg is ..........

రహీం 5 కి.గ్రా. 250 గ్రా. బంగాళాదుంపలను, 2 కి.గ్రా. 500 గ్రా. వంకాయలను మరియు 250 గ్రాముల మిర్చిని కొనిన అతను కొన్న మొత్తము కూరగాయల బరువు కిలోగ్రాములలో ............

(1) 7 (2) 8

(3) 6 (4) 9

**97.** If a rectangular shaped cardboard is rotated along its length as an axis, then the shape formed is a ........

(1) cone (2) circle

(3) sphere (4) cylinder

ఒక దీర్ఘచతురస్రాకార అట్టముక్కను దాని పొడవును అక్షముగా చేసి తిప్పిన ఏర్పడు ఆకారము ..........

(1) శంకువు (2) వృత్తము

(3) గోళము (4) స్థూపము

**98.** If 50% of 50% of a number is 50, then the number is ...........

ఒక సంఖ్యకు 50% యొక్క 50% విలువ 50 అయిన ఆ సంఖ్య ............

(1) 200 (2) 100

(3) 400 (4) 300

**99.** The length of a rope is $8\frac{3}{4}$ m. If it is cut into 7 equal parts, then the length of each piece of the rope in meters is .........

ఒక త్రాడు పొడవు $8\frac{3}{4}$ మీ. దానిని 7 సమాన భాగాలుగా విభజించిన, ఏర్పడిన ప్రతీ త్రాడు ముక్క పొడవు మీటర్లలో ............

(1) $\frac{3}{2}$ (2) $\frac{3}{4}$

(3) $\frac{5}{4}$ (4) $\frac{7}{4}$

**100.** The Hindu-Arabic number equivalent to the Roman numeral LXXIX is ...........

LXXIX అనే రోమన్ సంఖ్యకు సమాన విలువ గల హిందూ - అరబిక్ సంఖ్య ............

(1) 69 (2) 81

(3) 61 (4) 79

**101.** The number of students in a school is 425. On a specific day, if the ratio of students present in the school to the students absent in the school is 15 : 2, then the number of students present on that day is ......

ఒక పాఠశాల లోని విద్యార్థుల సంఖ్య 425. ప్రత్యేకంగా ఒక రోజున, పాఠశాలకు హాజరయిన మరియు హాజరు కాని వారి నిష్పత్తి 15 : 2, అయిన ఆ రోజున పాఠశాలకు హాజరయిన వారి సంఖ్య ............

(1) 385 (2) 50

(3) 375 (4) 395

**102.** Of the following fractions, the fraction less than $\frac{7}{8}$ and greater than $\frac{1}{3}$ is ............

ఈ క్రింది భిన్నాలలో $\frac{7}{8}$ కన్నా చిన్న గాను, $\frac{1}{3}$ కన్నా పెద్ద గానూ వున్న భిన్నము ............

(1) $\frac{11}{12}$ (2) $\frac{17}{24}$

(3) $\frac{23}{24}$ (4) $\frac{1}{4}$



www.sakshieducation.com

www.sakshieducation.com



**103.** If all factors (divisors) of 128 are arranged in the ascending order, then the sixth divisor is .............

128 యొక్క అన్ని కారణాంకములను (భాజకములను) కనుగొని వాటిని ఆరోహణ క్రమంలో అమర్చగా, ఆ క్రమంలోని ఆరవ కారణాంకము .............

(1) 32 (2) 16

(3) 128 (4) 64

**104.** The maximum number of points of intersection of a circle and a triangle is '$m$' and the maximum number of points of intersection of two triangles is '$n$'. Then the value of $m + n$ is ............

ఒక వృత్తము, త్రిభుజములు ఖండించుకొనగా ఏర్పడిన ఖండన బిందువుల గరిష్ఠ సంఖ్య '$m$' మరియు రెండు త్రిభుజములు ఖండించుకొనగా ఏర్పడిన ఖండన బిందువుల గరిష్ఠ సంఖ్య '$n$' అయిన $m + n$ విలువ .........

(1) 8 (2) 6

(3) 12 (4) 10

**105.** If the average of four numbers is 16 and the average of five other numbers is 25, then the average of all numbers together is .........

4 సంఖ్యల సరాసరి 16 మరియు 5 వేరే సంఖ్యల సరాసరి 25 అయిన ఆ మొత్తము సంఖ్యల సరాసరి (సగటు)

(1) 20.5 (2) 9

(3) 41 (4) 21

**106.** John wants to exchange his rectangular plot for a square plot of the same area. If the dimensions of the rectangular plot are 80 m × 20 m, then the side of the square plot he receives (in m) is .......

జాన్ తన 'దీర్ఘచతురస్రాకార ఇంటి స్థలమును అదే వైశాల్యము గల చతురస్రాకార స్థలముతో మార్చిడి చేసుకోదలిచాడు. ఆ దీర్ఘచతురస్రాకార స్థలము కొలతలు 80 మీ × 20 మీ. అయిన అతనికి లభించే చతురస్రాకార స్థలము భుజము పొడవు మీటర్లలో ....

(1) 20 (2) 40

(3) 50 (4) 30

**107.** If the fractions $\frac{1}{2}, \frac{3}{4}, \frac{5}{6}, \frac{5}{8}$ are arranged in ascending order, then their order will be ..............

$\frac{1}{2}, \frac{3}{4}, \frac{5}{6}, \frac{5}{8}$ అనే భిన్నాలను ఆరోహణ క్రమంలో అమర్చగా ఏర్పడే క్రమము .............

(1) $\frac{1}{2}, \frac{5}{8}, \frac{3}{4}, \frac{5}{6}$

(2) $\frac{1}{2}, \frac{3}{4}, \frac{5}{8}, \frac{5}{6}$

(3) $\frac{5}{8}, \frac{5}{6}, \frac{3}{4}, \frac{1}{2}$

(4) $\frac{1}{2}, \frac{5}{6}, \frac{5}{8}, \frac{3}{4}$



www.sakshieducation.com

www.sakshieducation.com



108. The difference between the place values of digit '2' in the number 32512 is ................

32512 సంఖ్యలోని అంకె '2' యొక్క స్థాన విలువల భేదం .............

(1) 1988 (2) 1989

(3) 1899 (4) 1998

109. The weight of two boxes together is $5\frac{3}{4}$ kg. If one box weighs $2\frac{5}{6}$ kg, then the weight of the other box (in kg) is ................

రెండు పెట్టెల మొత్తం బరువు $5\frac{3}{4}$ కి.గ్రా. దానిలో ఒక పెట్టె బరువు $2\frac{5}{6}$ కి.గ్రా. అయిన రెండవ పెట్టె బరువు (కిలోగ్రాములలో)

(1) $\frac{35}{12}$ (2) $\frac{103}{12}$

(3) $\frac{69}{34}$ (4) $\frac{391}{24}$

110. If Rajani bought a radio for Rs. 500 and sold it for Rs. 450, then the loss obtained by her in percentage is ..................

రజని ఒక రేడియోను రూ. 500 లకు కొని, రూ. 450 లకు అమ్మినది అయిన ఆమెకు వచ్చిన నష్టమును శాతములో .............

(1) 15 (2) 10

(3) 20 (4) 5

111. The number of lines of symmetry for a square is ..................

ఒక చతురస్రమునకు గీయగల సౌష్ఠవ రేఖల సంఖ్య

(1) 2 (2) 1

(3) 4 (4) 3

112. The number of trees that can be planted along a road of length 10 km, when the distance between two trees is to be 200 m is ...........

రెండు చెట్ల మధ్య దూరము 200 మీ. వుండేటట్లు 10 కి.మీ. పొడవు గల రోడ్డు వెంబడి నాటగల చెట్ల సంఖ్య .............

(1) 50

(2) 51

(3) 20

(4) 500

113. If 999999 is divided by 99, then the quotient is .............

999999 అనే సంఖ్యను 99 చే భాగించగా వచ్చు భాగఫలము .............

(1) 111 (2) 10101

(3) 11011 (4) 10110

114. If 11 books cost Rs. 121.55, then the price of each book in Rs. is ...........

11 పుస్తకముల వెల రూ. 121.55 అయిన ప్రతి ఒక్క పుస్తకము వెల రూపాయలలో .............

(1) 12.5 (2) 11.5

(3) 11.05 (4) 10.05



www.sakshieducation.com

www.sakshieducation.com



**115.** The purpose of conducting a diagnostic test on a pupil is ............

(1) to know the behavioral changes of the pupil

(2) to know the achievement level of the pupil

(3) to know the innate abilities of the pupil

(4) to know the strengths and weaknesses of the pupil in the content

లోప నిర్ధారణ నికషను నిర్వహించడంలో ముఖ్య ఉద్దేశ్యం.

(1) విద్యార్థి యొక్క ప్రవర్తనా మార్పులను గురించి తెలుసుకోవడానికి

(2) విద్యార్థి యొక్క సాధనా స్థాయిని గురించి తెలుసుకోవడానికి

(3) విద్యార్థి యొక్క అంతర్గత శక్తులను గురించి తెలుసుకోవడానికి

(4) విద్యార్థి యొక్క బలం, బలహీనతలను గురించి తెలుసుకోవడానికి

**116.** The closed figure of the highest area among the following figures of the same perimeter is a ................

(1) rectangle

(2) square

(3) circle

(4) triangle

ఒకే చుట్టు కొలత కలిగి వున్న క్రింది సంవృత పటాలలో ఎక్కువ వైశాల్యము వున్న పటం .............

(1) దీర్ఘచతురస్రం

(2) చతురస్రం

(3) వృత్తం

(4) త్రిభుజం

**117.** If the pupil makes mathematical models, diagrams and charts, then this specification comes under the objective of .............

(1) interest

(2) skill

(3) application

(4) appreciation

విద్యార్థి గణిత సంబంధమైన నమూనాలు, చిత్రాలు మరియు చార్టులు మొ॥ తయారు చేస్తాడు – అనే స్పష్టీకరణ ఈ లక్ష్యానికి చెందుతుంది .............

(1) అనక్తి

(2) నైపుణ్యం

(3) అన్వయం

(4) అభినందన



www.sakshieducation.com

www.sakshieducation.com



118. The formula for finding the area of a triangle using the side measurements was given by ..........

(1) René Descartes

(2) Euclid

(3) Heron

(4) George Cantor

ఒక త్రిభుజ వైశాల్యానికి దాని భుజాల మీద ఆధారపడిన సూత్రాన్ని కనుగొన్న శాస్త్రవేత్త ..........

(1) రెనే డెకార్టె

(2) యూక్లిడ్

(3) హెరాన్

(4) జార్జి కాంటర్

119. 'Two similar segments of a circle are in the ratio of squares of their chords'. This was proposed by the following school.

(1) Pythagorean school

(2) Ayonic school

(3) Plato school

(4) Sophist school

'ఒక వృత్తంలోని సరూప వృత్త ఖండాలు వాటి 'జ్యా' ల వర్గాల నిష్పత్తిలో ఉంటాయి' - అని ప్రతిపాదించిన పాఠశాల ............

(1) పైథాగరియన్ పాఠశాల

(2) అయోనిక్ పాఠశాల

(3) ప్లేటో పాఠశాల

(4) సోఫిస్ట్ పాఠశాల

120. The book, 'Spirit of Geometry' was written by the Mathematician, ........

(1) René Descartes

(2) Euclid

(3) George Cantor

(4) Blaise Pascal

'స్పిరిట్ ఆఫ్ జామెట్రి' అనే గ్రంథాన్ని రచించిన గణిత శాస్త్రవేత్త ............

(1) రెనే డెకార్టె

(2) యూక్లిడ్

(3) జార్జి కాంటర్

(4) బ్లెజ్ పాస్కల్



www.sakshieducation.com

www.sakshieducation.com



121. When we observe the parts of a Datura flower, the swollen part over the pedicel is ...............

(1) Thalamus

(2) Gynaeceum

(3) Placenta

(4) Androecium

మనం ఉమ్మెత్త పువ్వు భాగాలను పరిశీలించినప్పుడు, పుష్పవృంతం మీద ఉబ్బి ఉండే భాగం .............

(1) పుష్పాసనం

(2) అండకోశం

(3) అండన్యాసస్థానం

(4) కేసరావళి

122. The bud, located at the tip of the stem is called ................

(1) leaf bud

(2) axillary bud

(3) lateral bud

(4) apical bud

కాండం కొన భాగాన ఉండే కోరకము (మొగ్గ)

(1) పత్రకోరకము

(2) గ్రీవకోరకము

(3) పార్శ్వకోరకము

(4) అగ్రకోరకము

123. The suspended particulate matter (SPM) in the air due to pollution is ................

(1) nitric oxide

(2) sulphur dioxide

(3) lead and soot

(4) water vapour

కాలుష్యం వల్ల గాలిలోకి చేరే రేణు రూపకలుషితాలు

(1) నైట్రిక్ ఆక్సైడ్

(2) సల్ఫర్ డైఆక్సైడ్

(3) సీసం, మసి

(4) నీటి ఆవిరి

124. A person is wanting to measure the air pressure in the tyres of his vehicle. The instrument useful for it is the ................

(1) Sphygmomanometer

(2) Cistern barometer

(3) Aneroid barometer

(4) Deflection magnetometer

ఒక వ్యక్తి, అతని వాహనం యొక్క టైర్లలోని గాలి పీడనాన్ని కొలవాలనుకున్నాడు. అందుకు ఉపయుక్తమైన పరికరం .............

(1) స్ఫిగ్మోమానోమీటర్

(2) సిస్టర్న్ భారమితి

(3) అనిరాయిడ్ భారమితి

(4) అతిక్రమణ అయస్కాంత మాపకం



www.sakshieducation.com

www.sakshieducation.com



125. In a fire accident, the entire skin and muscles of a person are damaged. The burns are called .......

(1) second degree burns

(2) third degree burns

(3) ordinary burns

(4) first degree burns

అగ్ని ప్రమాదంలో ఒక వ్యక్తి మొత్తం చర్మం, కండరాలు పాడైపోతే, ఆ కాల్పుల్ని ఇలా అంటాం ..............

(1) ద్వితీయ దశ కాల్పులు

(2) తృతీయ దశ కాల్పులు

(3) సాధారణ కాల్పులు

(4) మొదటి దశ కాల్పులు

126. The chemical equation relating to the Clark's method for removal of water hardness is ..................

జల కఠినత్వం తొలగించే క్లార్క్ విధానానికి సంబంధించిన రసాయన సమీకరణం .............

(1) $Ca(HCO_3)_2 \longrightarrow 2CaCO_3 + 2H_2O$

(2) $Ca(HCO_3)_2 \longrightarrow CaCO_3 + H_2O + CO_2 \uparrow$

(3) $Ca(HCO_3)_2 + Na_2CO_3 \longrightarrow CaCO_3 + 2NaHCO_3$

(4) $Ca(HCO_3)_2 + Ca(OH)_2 \longrightarrow 2CaCO_3 + 2H_2O$

127. This is a submerged aquatic plant.

(1) Vallisneria

(2) Lotus

(3) Pistia

(4) Water Lily

ఇది నీటిలో మునిగి ఉండే ఒక నీటి మొక్క.

(1) వాలిస్‌నేరియా

(2) తామర

(3) పిస్టియా

(4) కలువ

128. Vital functions of our body such as heartbeat, respiration etc. are under the control of the ........

(1) cerebellum

(2) cerebrum

(3) medulla oblongata

(4) spinal cord

మన శరీరంలో జరిగే హృదయస్పందన, శ్వాసక్రియ వంటి ముఖ్యమైన విధులు దీని ఆధీనంలో ఉంటాయి.

(1) అనుమస్తిష్కము

(2) మస్తిష్కము

(3) మజ్జాముఖము

(4) వెన్నుపాము



www.sakshieducation.com

www.sakshieducation.com


129. This country is called 'Land of Rising Sun'.
(1) France
(2) China
(3) Japan
(4) England

ఈ దేశాన్ని 'ఉదయించే సూర్యుని భూమి' గా పిలుస్తారు.
(1) ఫ్రాన్స్
(2) చైనా
(3) జపాన్
(4) ఇంగ్లండ్

130. The height of Mount Everest is ......
(1) 4,888 meters
(2) 8,848 meters
(3) 8,884 meters
(4) 8,888 meters

ఎవరెస్ట్ శిఖరం ఎత్తు ..................
(1) 4,888 మీటర్లు
(2) 8,848 మీటర్లు
(3) 8,884 మీటర్లు
(4) 8,888 మీటర్లు

131. The title of Rajendra Chola was ......
(1) Maligai Konda
(2) Purai Konda
(3) Nagari Konda
(4) Gangai Konda

రాజేంద్ర చోలుని బిరుదు ............
(1) మాలిగై కొండ
(2) పురై కొండ
(3) నగరి కొండ
(4) గంగై కొండ

132. The emperor Akbar divided his kingdom into ..............
(1) Suba
(2) Mukti
(3) Ikta
(4) Mandal

అక్బర్ చక్రవర్తి తన సామ్రాజ్యాన్ని ఇలా విభజించాడు
(1) సుబా
(2) ముక్తి
(3) ఇక్తా
(4) మండలం

133. The imaginary lines which connect the north and the south pole is called ..............
(1) longitudes
(2) latitudes
(3) equator
(4) orbit

ఉత్తర దక్షిణ ధ్రువాలను కలుపుతూ గీయబడిన ఊహారేఖలను ఇలా పిలుస్తారు .................
(1) రేఖాంశాలు
(2) అక్షాంశాలు
(3) భూమధ్యరేఖ
(4) కక్ష్య

134. The 'Grand Old Man of India' is ................
(1) Dadabhai Naoroji
(2) C. R. Das
(3) Gandhiji
(4) B. G. Tilak

'ది గ్రాండ్ ఓల్డ్ మాన్ ఆఫ్ ఇండియా' గా పేరొందినది.
(1) దాదాభాయి నౌరోజి
(2) సి. ఆర్. దాస్
(3) గాంధీజి
(4) బి. జి. తిలక్


www.sakshieducation.com

www.sakshieducation.com

135. The literacy rate of Andhra Pradesh as per 2001 census was ..............

క్రీ.శ 2001 జనాభా లెక్కల ప్రకారం ఆంధ్ర ప్రదేశ్ యొక్క అక్షరాస్యతా రేటు ............

(1) 74.72
(2) 68.22
(3) 61.11
(4) 89.00

136. The person who fought against the social evil, 'Sati' was ...............

(1) Raja Rammohan Roy
(2) Jagadish Chandra Bose
(3) Gopal Krishna Gokhale
(4) Subhash Chandra Bose

'సతీ సహగమన' సాంఘిక దురాచారాన్ని వ్యతిరేకిస్తూ పోరాడిన వ్యక్తి .............

(1) రాజా రామ్మోహన రాయ్
(2) జగదీశ చంద్ర బోస్
(3) గోపాల కృష్ణ గోఖలే
(4) సుభాష్ చంద్ర బోస్

137. The way of life that gives importance to traditions is .................

(1) culture
(2) literature
(3) sculpture
(4) arts

సంప్రదాయానికి ప్రాధాన్యత నిచ్చే జీవన విధానం ......

(1) సంస్కృతి
(2) సాహిత్యం
(3) శిల్ప కళ
(4) కళలు

138. The early man first used this as weapon to hunt animals.

(1) gun
(2) stone
(3) arrow
(4) sword

ఆదిమ మానవుడు జంతువులను వేటాడే సాధనంగా మొదట దీనిని ఉపయోగించాడు.

(1) తుపాకి
(2) రాయి
(3) బాణం
(4) కత్తి

139. The meetings of the Rajya Sabha are presided over by the ..............

(1) Vice President
(2) Prime Minister
(3) Speaker
(4) President

రాజ్యసభ సమావేశాలు ఇతని అధ్యక్షతన జరుగుతాయి.

(1) ఉప రాష్ట్రపతి
(2) ప్రధాన మంత్రి
(3) స్పీకర్
(4) రాష్ట్రపతి

140. The first novelist in Kannada was ...............

(1) Prem Chandra
(2) Jaya Chandra
(3) Nemi Chandra
(4) Hema Chandra

కన్నడ భాషలో మొదటి నవలాకారుడు ............

(1) ప్రేమ్ చంద్ర
(2) జయ చంద్ర
(3) నేమి చంద్ర
(4) హేమ చంద్ర


www.sakshieducation.com

www.sakshieducation.com



141. According to movement, the joint present in our knee is ...........

(1) sliding joint

(2) immovable joint

(3) hinge joint

(4) pivot joint

కదలికను బట్టి మన మోకాలులో ఉండే కీలు .......

(1) జారెడి కీలు

(2) కదలని కీలు

(3) మడతబందు కీలు

(4) బొంగరపు కీలు

142. When a boy is playing cricket with his friends, his respiration rate per minute is ..............

(1) more than 18 times

(2) less than 18 times

(3) varies from 8 to 18 times

(4) constantly 18 times

ఒక బాలుడు స్నేహితులతో క్రికెట్ ఆడుతున్నప్పుడు, అతని శ్వాసక్రియా రేటు నిమిషానికి .............

(1) 18 కన్నా ఎక్కువ సార్లు

(2) 18 కన్నా తక్కువ సార్లు

(3) 8 నుండి 18 సార్లు మారుతూ

(4) స్థిరంగా 18 సార్లు

143. These nutrients are mainly useful to us for health and proper functioning of our body and also protect us from diseases.

(1) Proteins

(2) Carbohydrates

(3) Fats

(4) Vitamins

ఇవి మన శరీరానికి ఆరోగ్యాన్నిచ్చి, సక్రమంగా పనిచేయడానికి ఉపయోగ పడటమే గాక వ్యాధుల బారి నుండి రక్షణను ఇస్తాయి.

(1) మాంసకృత్తులు

(2) పిండి పదార్థాలు

(3) కొవ్వులు

(4) విటమిన్లు

144. When a person opens the electric circuit, the current flow will .........

(1) increase

(2) stop

(3) vary

(4) decrease

ఒక వ్యక్తి విద్యుత్ వలయం యొక్క సంధానమును తీసివేసి నప్పుడు (తెరిచి నప్పుడు) కరెంటు ప్రవాహం .............

(1) పెరుగుతుంది

(2) ఆగిపోతుంది

(3) మారుతుంది

(4) తగ్గుతుంది



www.sakshieducation.com

www.sakshieducation.com


145. The learning experience at the bottom of the Edgar Dale cone of experience are ..............

(1) exhibits

(2) verbal symbols

(3) direct purposeful experiences

(4) field trips

ఎడ్గార్ డేల్ అనుభవ శంఖువులో అడుగు భాగంలో ఉండే అభ్యసనానుభవం ..................

(1) ప్రదర్శిత వస్తువులు

(2) శాబ్దిక సంకేతాలు

(3) ప్రత్యక్ష ప్రయోజిత అనుభవాలు

(4) క్షేత్ర పర్యటనలు

146. The main purpose of 'Recaptitulation' during the teaching–learning process is ..........

(1) to categorize weak and strong students in a subject

(2) to know the achievement of teaching objectives

(3) to report to the headmaster about the standards of students

(4) to start remedial classes

బోధనాభ్యసన ప్రక్రియలో పునర్విమర్శ యొక్క ప్రధాన ఉద్దేశ్యం ..............

(1) విద్యార్థులను విషయ పరంగా బలవంతులు మరియు బలహీనులుగా వర్గీకరించడం కోసం

(2) బోధనా లక్ష్యాల సాధన గురించి తెలుసుకోవడం కోసం

(3) విద్యార్థుల స్థాయిని గురించి ప్రధానోపాధ్యాయునికి తెలియచేయడం కోసం

(4) లోప నివారణ తరగతులను మొదలు పెట్టడం కోసం

147. The selection of a method of teaching depends on the ..............

(1) medium of instruction

(2) topic

(3) teacher

(4) timings of the period of teaching

బోధనా పద్ధతి యొక్క ఎన్నిక దీనిపై ఆధారపడి ఉంటుంది ............

(1) బోధనా మాధ్యమం

(2) బోధనాంశం

(3) ఉపాధ్యాయుడు

(4) పీరియడ్‌లో బోధన జరిగే సమయం


www.sakshieducation.com
www.sakshieducation.com

www.sakshieducation.com



148. A book on 'The Story of Earth' belongs to the following category of books in a school library.

(1) background books

(2) prescribed textbooks

(3) reference books

(4) supplementary books

'భూమి యొక్క కథ' అనే పుస్తకం పాఠశాల గ్రంథాలయంలో ఈ విభాగానకు సంబంధించిన పుస్తకాలకు చెందుతుంది.

(1) నేపథ్య పుస్తకాలు

(2) నిర్దేశించిన పాఠ్యపుస్తకాలు

(3) పరామర్శ గ్రంథాలు (రెఫరెన్స్ పుస్తకాలు)

(4) అనుబంధ పుస్తకాలు

149. 'A student is able to give examples for the concepts learnt in the classroom.' This statement refers to the following objective.

(1) Understanding

(2) Knowledge

(3) Skill

(4) Application

'విద్యార్థి తరగతిగదిలో తాను నేర్చుకొన్న భావనలకు ఉదాహరణ లివ్వగలడు'. ఈ వాక్యం క్రింది లక్ష్యానికి చెందుతుంది.

(1) అవగాహన

(2) జ్ఞానం

(3) నైపుణ్యం

(4) వినియోగం

150. 'The knowledge of temperature, pressure and humidity helps in understanding the climate of a region.' This statement refers to correlation between the subjects, ....

(1) Science and Geography

(2) Science and History

(3) Science and Fine arts

(4) Science and Crafts

'ఉష్ణోగ్రత, పీడనం మరియు ఆర్ద్రత లకు సంబంధించిన జ్ఞానం ఒక ప్రాంతం యొక్క శీతోష్ణస్థితిని అవగాహన చేసుకోవడానికి ఉపయోగ పడుతుంది'. ఈ వాక్యం ఈ రెండు విషయాల మధ్య సహ సంబంధాన్ని సూచిస్తుంది ............

(1) విజ్ఞానశాస్త్రం – భౌగోళిక శాస్త్రం

(2) విజ్ఞానశాస్త్రం – చరిత్ర

(3) విజ్ఞానశాస్త్రం – కళలు

(4) విజ్ఞానశాస్త్రం – క్రాఫ్ట్



www.sakshieducation.com